క్లుప్తంగా

మైనర్ కాలువ సర్వే పనులు ఆపాలి

చిగురుమామిడి: సుందరగిరి గ్రామ శివారు నుంచి వెళ్తున్న 21(ఎల్) మైనర్ కెనాల్‌ను మార్చాలని పలువురు చిన్న, సన్నకారు రైతులు ఇరిగేషన్ అధికారులను కోరారు. బుధవారం సుందరగిరి కెనాల్ సర్వే పనులను పరిశీలించేందుకు వచ్చిన ఇరిగేషన్ ఈఈ రాములుతో రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. 27 గుంటల భూమి ఉన్న రైతుకు 25 గుంటల భూమి కాల్వ కింద పోతోందని, 30 గుంటలున్న రైతుకు 25 గుంటలు పోతే ఇక మిగిలేది ఐదు గుంటలేనని వారు ఈఈ దృష్టికి తీసుకొచ్చారు. ఈఈ మాట్లాడుతూ.. ఇది పొలాలు పారేందుకు తీసే చిన్న కాల్వని, చెరువులు నింపుతుందని, మీరు కాదంటే మరో రైతు కూడా మా భూముల్లోంచి వద్దంటారు కదా అని బదులిచ్చారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులను అడ్డుకోవద్దన్నారు. వెంకటేశం, తిరుపతి, రవివర్మ, శంకర్‌బాబు, మహేందర్, బాబు, శ్రీనివాస్ ఉన్నారు.

పోస్టులకు వయోపరిమితి పెంచాలి

చిగురుమామిడి: టీజీఎస్ ఆర్టీసీలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెలువడిన నోటిఫికేషన్‌లో శ్రామిక్ పోస్టులకు వయోపరిమితి పెంచాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నిరుద్యోగులు విన్నవించారు. బుధవారం హుస్నాబాద్‌లో మంత్రి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. బరిగెల మధూకర్, మేకల శ్రీనివాస్, భిమోజు వెంకట్, రాజు ఉన్నారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు గడువు 18

హుజూరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో దూర విద్యావిధానంలో డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో 2024–25 విద్యాసంవత్సరానికి ప్రవేశం పొందేందుకు ఈనెల 18 వరకు అవకాశముందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఇందిరాదేవి బుధవారం తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు. ఈనెల 18 లోపు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి అడ్మిషన్లు పొందాలని తెలిపారు. పూర్తి వివరాలకు హుజూరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

పాఠశాలలకు దుస్తులు

శంకరపట్నం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం విద్యాశాఖ అధికారులు దుస్తులు అందజేశారు. పాఠశాలల ప్రారంభంలో విద్యార్థులకు ఒక్కో జత దుస్తులు అందించారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరో జత దుస్తులను వేసుకునేందుకు కేశవపట్నం స్వశక్తి భవనం నుంచి పాఠశాలలకు పంపించినట్లు ఎంఆర్సీలు తెలిపారు.

బస్సు పాసులు అందజేత

హుజూరాబాద్‌రూరల్: చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆర్టీసీ డిపో మేనేజర్ వి.రవీంద్రనాథ్ ఉచితంగా బస్సు పాసులను అందజేశారు. చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్ తన సొంత ఖర్చులతో బస్సు పాసులను విద్యార్థులకు అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. హెచ్‌ఎంలు అనురాధ, అన్నపూర్ణ, ఆర్టీసీ సిబ్బంది సారయ్య, సాయిచరణ్, ఐలయ్య, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

ధర్మసమాజ్ మండల అధ్యక్షుడిగా ప్రశాంత్



శంకరపట్నం: ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా గద్దపాక గ్రామానికి చెందిన యమునూరి ప్రశాంత్‌ను నియమించినట్లు నియోజకవర్గ బాధ్యుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. నియామకానికి సహకరించిన శ్రీకాంత్, జిల్లా సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర: గట్టుబుత్కూర్ గ్రామానికి చెందిన రామంచ బాబు, ఓరుగంటి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబాలకు మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి రూ.5వేల చొప్పున బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు కాంపెల్లి తిరుపతి, పొత్తూరి చంద్రయ్య, రామంచ శ్రీనివాస్, బొడ్డు మల్లేశం, ఓరుగంటి అంజయ్య, రామంచ బాబు, రమేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

వీణవంక: అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తోట తిరుపతి హెచ్చరించారు. గంగారం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా చల్లూరు మానేరు వాగు నుంచి గూడ్స్ క్యారియర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు వివరించారు. డ్రైవర్ వెంకటేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గురుకుల పోస్టులు భర్తీ చేయాలి

చొప్పదండి: గురుకుల విద్యాలయాల్లో బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ గురుకుల అభ్యర్థులు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందించారు. సుమారు 9,210 పోస్టులకు గాను ప్రభుత్వం 5వేల పైచీలుకు పోస్టులను భర్తీ చేసిందని, మిగిలిన గురుకులాల నియామకాలను ప్రభుత్వం నిర్వహించలేదన్నారు.

నీటి గుంతల పూడ్చివేతపై దృష్టి

చొప్పదండి: పట్టణంలో వర్షం నీటితో ఏర్పడిన గుంతలను పూడ్చివేయడంపై దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ తెలిపారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో నీటి నిలువ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ నాగరాజుతో కలిసి పరిశీలించారు. కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదురి శ్రీనివాస్, కొత్తూరి మహేశ్, మేనేజర్ ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుగుణ, అధ్యాపకులు తులసిదాస్, మల్లారెడ్డి, విజయేందర్‌రెడ్డి, మురళి, సహాసిని, శైలజ పాల్గొన్నారు.

జమ్మికుంట: పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ అన్నారు. 30వ వార్డులో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మేనేజర్ రాజిరెడ్డి, టీపీవో శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగు: ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెరిగేందుకు కృషి చేయాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. వెదిర గ్రామ జిల్లాపరిషత్ పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణానికి ముగ్గు పోశారు. గ్రామంలో 400 మొక్కలు నాటారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీవో శ్రావణ్‌కుమార్, ఏపీవో రాధ పాల్గొన్నారు.

శంకరపట్నం: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దామని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మోడల్ స్కూల్ విద్యార్థులకు సూచించారు. ఎస్‌బీఎం కోఆర్డినేటర్ వేణు, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులున్నారు.

సైదాపూర్: వాతావరణ సమతుల్యతతోనే మానవ మనుగడ సాధ్యమని, అందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం అన్నారు. సైదాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ మహేందర్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చొప్పదండి: నీటి నిలువను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ



హుజూరాబాద్: మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య



జమ్మికుంట: అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అయాజ్

గిడ్డంగుల్లో నిల్వ చేసుకొని అమ్ముకుంటే లాభాలు

జమ్మికుంట: రైతులు పంటలకు ధరలు పలకని సమయంలో గిడ్డంగుల్లో నిల్వలు చేసుకొని అమ్ముకుంటే లాభాలు వస్తాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్(ఎన్ఐపీహెచ్ఎం) డైరెక్టర్ డాక్టర్ మరియదాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని కేవీకేలో రైతులు, వ్యాపారులు, పప్పు మిల్లు యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు పంట ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్ముకోకుండా వేర్‌హౌస్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ అథారిటీ(డబ్ల్యూడీఆర్ఏ) ద్వారా కేంద్ర గిడ్డంగుల నియంత్రణ సంస్థను స్థాపించడం జరిగిందన్నారు. రైతుల పంటలను గిడ్డంగుల్లో నిల్వ చేసుకోవచ్చని, బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం అందుతుందని అన్నారు. డబ్ల్యూడీఆర్ఏ రీజనల్ అధికారి అరుణ్‌కుమార్, కేవీకే హెడ్, సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మరియదాస్

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

మానకొండూర్: ఆయిల్‌పామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని, ఇది భావితరాల పంట అని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి, రవళి, భారత్, రాజ్‌కుమార్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి కాపాడాలి



మొక్క నాటుతున్న చేపూరి సత్యనారాయణ

చొప్పదండి: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించి భావితరాల మనుగడకు పాటుపడాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ కోరారు. ప్రధాని పిలుపు మేరకు పట్టణంలో బుధవారం ఆయన తల్లి పేరుతో చెట్టు కార్యక్రమంలో భాగంగా తల్లితో కలిసి మొక్కలు నాటారు. తల్లి పేరుతో చెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న సర్వే నంబర్ 467లో గల ప్రభుత్వ స్థలాన్ని బుర్ర లక్ష్మి కనకయ్య కబ్జా చేసి గోడ నిర్మించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రమేశ్‌కు సామాజిక కార్యకర్త గుర్రం మహేందర్‌నాథ్‌గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమి పక్కన సర్వే నంబర్ 654లోని పట్టాదారు స్థలంపై బుర్ర కనకయ్య, గండికోట సమ్మయ్య, ఎంఏ హుస్సేన్ మధ్య కోర్టులో వివాదం జరుగుతుండగా.. అడ్వకేట్ జనరల్‌కు ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు రెండు సర్వే నంబర్లకు కొలతలు వేసి 467 నంబర్‌లో ప్రభుత్వ భూమి ధర్మారం రెవెన్యూ పరిధిగా నిర్ణయించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అక్బర్ పాషా ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మహేందర్‌నాథ్‌గౌడ్

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం



తిమ్మాపూర్: తిమ్మాపూర్ మాజీ జెడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకానందంను మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉల్లెంగుల సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలను జెడ్పీటీసీ దంపతులు ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనిత, పోరండ్ల సొసైటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, రావుల రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, ల్యాగల వీరారెడ్డి, బోయిని కొమురయ్య, పాశం అశోక్‌రెడ్డి, మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకరితో నిశ్చయం.. మరొకరితో పెళ్లికి సిద్ధం!

చొప్పదండి: పెళ్లి నిశ్చయమైంది. ఇద్దరూ సినిమాలకు, షికార్లకు వెళ్లారు. కానీ, ఇప్పుడు ఆ యువకుడు ముఖం చాటేయడమే కాకుండా, మరో యువతిని పెళ్లి చేసుకుంటున్నాడని బాధిత యువతి ఆరోపించింది. సదరు యువకుడి ఇంటి ఎదుట బైఠాయించింది. ఆమె వివరాల ప్రకారం.. చొప్పదండి పట్టణానికి చెందిన చిటిపాక విక్రమ్‌తో మల్యాల మండలం తాటిపల్లికి చెందిన యువతికి రెండేళ్ల క్రితం పెళ్లి నిశ్చయమైంది. తాను దుబాయి వెళ్తున్నానని, వచ్చాక పెళ్లి చేసుకుంటానని విక్రమ్ చెప్పాడు. తిరిగి వచ్చాక ముఖం చాటేశాడు. తాజాగా గురువారం మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడంటూ బాధితురాలు బుధవారం సాయంత్రం అతని ఇంటి ఎదుట బైఠాయించింది. తర్వాత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి, ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విక్రమ్, అతని అన్న రవి, తల్లి నర్సమ్మలపై కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష పేర్కొన్నారు.



విక్రమ్ ఇంటి ఎదుట బైఠాయించిన యువతి

తహసీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

తిమ్మాపూర్: తిమ్మాపూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు నల్ల రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, పెట్టం రమేశ్, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, మురారిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

● **కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి**

జమ్మికుంట: కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చాలని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారాన్ని అందజేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ రమేశ్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ అయాజ్, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, పొనగంటి సంపత్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి బిడ్డల వివాహాల కోసం మహత్తరమైన కల్యాణలక్ష్మి పథకం ప్రారంభించి ఎంతోమందికి ఆర్థిక భరోసా కల్పించారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అందజేశారు. మాజీ సర్పంచ్ నీల కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, తాళ్లపల్లి మహేశ్‌గౌడ్, రాయిశెట్టి సంపత్, దాసారపు రాజేందర్, కృష్ణచైతన్య తదితరులున్నారు.

మండల కేంద్రంలో ఆర్టీసీ కార్గో పాయింట్‌ను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితోపాటు జిల్లా ఆర్టీసీ కార్గో మేనేజర్ రామారావు ప్రారంభించారు.

● **చేనేత కార్మికుల దీక్ష విరమణ**

గంగాధర: తమకు ఉపాధి కల్పించాలని 14 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న గర్శకుర్తి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు బుధవారం తహసీల్దార్ అనుపమరావు హామీతో దీక్షను విరమించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు సంఘీభావం తెలపడంతోపాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన తహసీల్దార్ కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.

● **ఎస్సీ డిక్లరేషన్ అమలుపరచాలి**

హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేవెళ్లలో ప్రకటించిన విధంగా ఎస్సీ డిక్లరేషన్ అమలుపరచాలని బుధవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి రూ.12లక్షల ఆర్థిక సాయం చేయాలని, ఎస్సీ ఉప కులాలు మాల, మాదిగలకు కార్పొరేషన్ నిధులు సంవత్సరానికి రూ.750కోట్లు కేటాయించాలన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, సబ్బని రమేశ్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బోరగాల సారయ్య, మొలుగూరి నగేశ్, రమేశ్, నరాల రాజశేఖర్, క్యాస వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: ఎస్సీ డిక్లరేషన్ ప్రభుత్వం అమలు చేయాలని తహసీల్దార్ భాస్కర్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. మండల అధ్యక్షుడు అనిల్, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి, సాగర్ తదితరులున్నారు.

● **ఘనంగా చేనేత దినోత్సవం**

చొప్పదండి: పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి నేతన్న విగ్రహానికి పూలమాల వేశారు. దండె రాజయ్య, వల్లాల కృష్ణహరి, మహేశుని మల్లేశం, దండె జమున, ఎలిగేటి తిరుపతి, దండె లింగయ్య, దూస రాము, అనుమల్ల నర్సయ్య, మారంపల్లి నాగభూషణం పాల్గొన్నారు.

రామడుగు: మోతె గ్రామంలో జిల్లా పద్మశాలీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక కమలాకర్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను సన్మానించారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, పద్మశాలీ సంఘం నాయకులు మెరుగు శంకరయ్య, అలువాల శంకర్, కొలిపాక ప్రవీణ్‌కుమార్, పంతగాని శ్రీధర్, కొలిపాక అజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట–కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు

12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(ఆది, గురువారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం టూ బల్హర్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హజరాయ్ నిజాముద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్హర్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్హర్షా	23.18 గంటలకు

జమ్మికుంట–కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు రైళ్లు

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్హర్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్ టౌన్ టూ భద్రాచలం	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)–శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్ర)–లక్నో జంక్షన్–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్	17.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్– నిజాముద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్హర్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్ తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, శుక్ర) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు





చొప్పదండి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం మలుపు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ప్రతినిత్యం పురపాలక సంఘానికి ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తుండగా.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మూల మీద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి. ట్రాన్స్‌ఫార్మర్ మరో చోటుకు మారిస్తే రోడ్డు వెడల్పుగా మారుతుంది.

– కొక్కుల రామ్మోహన్, చొప్పదండి

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 87901 44227

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి బుధవారం తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం వేణు, చేవూరి మహేందర్, జీల పరశురాము, బొమ్మదేని ప్రవీణ్‌కుమార్, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ముంజల తిరుపతి, వేల్పుల తిరుపతి, చంద్రగిరి కుమార్‌కు చెందిన ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు.

రేషన్ బియ్యం..

ఇల్లందకుంట: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. కనగర్తి గ్రామ సమీపంలో హనుమకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన పిట్టల రమేశ్, అతడి భార్య సరిత ఆటో ట్రాలీలో తరలిస్తున్న క్రమంలో పక్కా సమాచారం మేరకు పోలీసులు 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

శంకరపట్నం: చింతలపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. ఆముదాలపల్లి నుంచి ఆటోలో కేశవపట్నంకు 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సంచుల్లో తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



తిమ్మాపూర్: మహాత్మానగర్ పంచాయతీ పరిధి ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్‌గౌడ్, డీసీసీ ఆఫీస్ ఇన్‌చార్జి మల్లారెడ్డి, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, తిమ్మాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, మానకొండూరు అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కిరణ్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

శంకరపట్నం: కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉంచాలని టీడీపీ నాయకులు బుధవారం వైద్యాధికారి శ్రావణ్‌కు వినతిపత్రం అందించారు. ఆరీఫ్, బైరి తిరుపతి, గోపు వీరమల్లు, కొండయ్య తదితరులున్నారు.

లోకల్ వాయిస్

దాడులు చేయడం తగదు



బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు చేయడం తగదు. ఏ దేశంలోనైనా మైనారిటీలకు ప్రభుత్వమే రక్షణ కల్పిస్తోంది. కొందరు పనిగట్టుకొని హిందువులపై కక్ష సాధింపుకు దిగడం, దుశ్చర్యలకు పాల్పడాన్ని ఖండిస్తున్నాం. ప్రపంచ దేశాలు ఒక్కటై అమానుష చర్యలను వెంటనే ఆపివేయాలి.

– సిరిపురం శ్రీనివాస్, చొప్పదండి

ఆలయాలపై దాడులు హేయం



పక్క దేశంలో హిందువుల ఆలయాలను కూల్చివేసి దారుణాలకు ఒడిగడుతున్నారని వార్తలు వస్తున్నాయి. హిందూ కుటుంబాలను కొట్టి చంపుతుండటం, హిందువుల దుకాణాలపై దాడులు దారుణం. సైన్యం ముందుకొచ్చి అమానుష చర్యలను వెంటనే ఆపివేయాలి. ఆలయాలు, హిందువులకు రక్షణ కల్పించాలి.

– పొన్నాల తిరుపతి, చొప్పదండి

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

చొప్పదండి: పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్‌సీలను అమలు చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేపట్టిన సభ్యత్వ అభియాన్‌లో భాగంగా బుధవారం మండలంలో పర్యటించారు. తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.హరిచరణ్, కార్యదర్శులు ఆర్.శ్రీనివాస్, కృష్ణమూర్తి, కె.సాయన్న తదితరులు పాల్గొన్నారు.